## డీ 54 కెనాల్‌లోని పూడిక తొలగించాలి

కంఠేశ్వర్, మే 16: జిల్లా కేంద్రంలోని డీ-54 కెనాల్‌తోపాటు డ్రైనేజీల్లో చేరిన పూడికను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన నగరంలో పర్యటించారు. డీ-54 కెనాల్‌ను చెత్త నిండి ఉన్నందున వాన కాలం నీరు నిలిచిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. మురికి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ వెంట ఏఎంసీ జయకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ఏఎల్ఎం మృతికి సంతాపం

కంఠేశ్వర్, మే 16: బోధన్ మండలంలో గురువారం విద్యుత్ షాక్‌తో ఏఎల్ఎం మహేందర్ మృతి చెందగా జిల్లా కేంద్రంలోని పవర్‌హౌస్ సమావేశం మందిరంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆయన మృతి సంస్థకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్, డీఈఈ ఎం.శ్రీనివాస్, రమేశ్, వెంకటరమణ, శ్రీనివాస్, నాయకులు రఘునందన్, తోట రాజశేఖర్, రాజేందర్, కాశీనాథ్, సురేశ్‌కుమార్, శ్రీధర్, రాజేందర్, నగేశ్‌కుమార్, చంద్రశేఖర్, చెన్నయ్య పాల్గొన్నారు.

## 'సెలవు ప్రకటించాలి'

ఖలీల్‌వాడి, మే 16: సేవాలాల్ మహరాజ్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలని సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్‌లాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా సెలవు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు, గిరిజనులు, బంజారా నాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని అన్నారు. అధికారికంగా సెలవు ప్రకటించాలని కోరారు. సమావేశంలో నాయకులు వేముల శేఖర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల

ఖలీల్‌వాడి, మే 16: తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో 6 నుంచి 10వ తరగతుల్లో ప్రవేశానికి ఏప్రిల్ 24న పరీక్ష రాసి ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదలైనట్లు డీఈవో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అడ్మిషన్ కోసం, ఇతర సమాచారం కోసం సంబంధిత మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని సూచించారు.

## 'గురుకులం'లో ప్రవేశాలు

డిచ్‌పల్లి, మే16: ధర్మారం(బి) శివారులోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల నిజామాబాద్ బాలుర-4లో 5 నుంచి 9వ తరగతుల్లో, ఇంటర్ ఒకేషనల్ (వృత్తి విద్యా కోర్సు) ఈటీ, ఎంఎల్‌టీలో ప్రవేశానికి మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం.రణవీర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9440564815 నంబరులో సంప్రదించాలని సూచించారు.

## కేసు నమోదు చేయాలి

వినాయక్‌నగర్, మే16: మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షాహ్‌పై కేసు నమోదు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు వివిధ సంఘాల మైనారిటీ నేతలు శుక్రవారం ఫిర్యాదు చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. న్యాయవాది సయ్యద్ నజీబ్ అలీ, మాజీ కార్పొరేటర్ కుర్దూస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో డెంగీ నియంత్రణ

- జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్
- జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు



నగరంలోని సీతారాంనగర్ కాలనీలో ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్, వైద్యులు

ఖలీల్‌వాడి/ధర్పల్లి/ఇందల్వాయి/ ఆర్మూర్‌టౌన్/ నవీపేట/ రెంజల్/ మాక్లూర్/ నందిపేట్, మే 16: ప్రజల భాగస్వామ్యంతో డెంగీ నియంత్రణ సాధ్యమని జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సీతారాంనగర్ ఆరోగ్య కేంద్రంలో జిల్లా మలేరియా అధికారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వీధుల్లో దోమల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. దోమతెరలను వినియోగిస్తూ దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య వైద్యాధికారి నవ్య, మాలపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సహిస్తాహిర్దోష్, ఏఎంవో సలీం, జిల్లా ఆరోగ్య విద్య బోధకుడు ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి గోవర్ధన్, హెచ్ఈవో నటరాజ్, రవిచందర్, పర్యవేక్షణాధికారులు సుశీల, శ్యామల, ఆరోగ్య కార్యకర్తలు మధుసూదన్, స్వామి, శశిరేఖ, సుశీల, కవిత, సంగీత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో డెంగ్యీ నివారణ దినోత్సవం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించారు. వైద్యులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, నర్సింగ్ అధికారి అరుణలత, ఆరోగ్య సూపర్‌వైజర్ భూలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. ఇందల్వాయిలో జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి క్రిస్టినా, ఆయుష్ వైద్యాధికారి భువన, ఆరోగ్య విస్తరణాధికారి శంకర్, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అర్బన్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నేషనల్ డెంగీ డే సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేశ్ శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కీటక జనీత వ్యాధులైన దోమల ద్వారా సంభవించే మలేరియా, ఫైలేరియా,డెంగీ, చికెన్ గున్యా, మెదడు వాపు, బోదకాలు ఇలాంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, రాజవ్వ, కమల, శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు. నవీపేట మండల కేంద్రంలో జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సామ్రాట్, వైద్య సిబ్బంది గోదావరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు. రెంజల్ మండల కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలో డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యుడు రవిశంకర్ డెంగీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా నందిపేట్ మండల కేంద్రంలోని జిల్లా మలేరియా కార్యాలయ అధికారులు నందిపేట్ వైద్య సిబ్బంది వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, పద్మావతి, భాస్కర్, భూమేశ్వర్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై దృష్టిసారించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై

డిచ్‌పల్లి, మే 16: మొబైల్ ఫోన్‌లో వీడియో గేమ్‌లు ఆడడం, వీడియోలు చూస్తూ కాలక్షేపం చేయడం మానుకొని క్రీడలపై దృష్టిసారించాలని డిచ్‌పల్లి ఎస్సై మహ్మద్ షరీఫ్ అన్నారు. ఘన్‌పూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జీపీఎల్ బహుమతుల ప్రదానోత్సవానికి ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ రోజుల్లో యువత మత్తు పదార్థాలకు బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలని సూచించారు. ఘన్‌పూర్‌లోని కొందరు మంచి ఆలోచనతో 14 ఏండ్ల నుంచి జీపీఎల్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈపోటీలకు గ్రామంలోని కొందరు డబ్బులు ఇచ్చి ప్రోత్సహించటం అభినందనియమన్నారు. ఘన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎ.స్వాతిని సన్మానించారు. జీపీఎల్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన వాసరి సాయినాథ్ టీమ్‌కు బహుమతి ప్రదానం చేశారు. జీపీఎల్ ఆర్గనైజేషన్ 25 రోజులు ఎలాంటి గొడవలూ లేకుండా మ్యాచ్‌లు నిర్వహించడం సంతోషకరమని క్రీడాకారులు అన్నారు. కార్యక్రమంలో యువసేన యూత్ నాయకులు గంగాధర్, రామకృష్ణ, హరీశ్, నరేశ్, శ్రీకాంత్, గంగామోహన్, పృథ్వీ, రమణ, గంగాదాస్, కృష్ణ, ఓంప్రసాద్, సాయిలు, రాజు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగ విత్తనాలు

సిరికొండ, మే 16: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు ఏవో నర్సయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సొసైటీల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వివాహిత అదృశ్యం

పొతంగల్, మే 16: జల్లాపల్లి ఫారానికి చెందిన మహిళ అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఓ వివాహిత (20) ఈనెల 11న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీల్ తెలిపారు.

## సీపీని కలిసిన జైలు సూపరింటెండెంట్

వినాయక్‌నగర్, మే16: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యను శుక్రవారం నిజామాబాద్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ చింతల దశరథం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పూల మొక్కను అందజేశారు. సూపరింటెండెంట్‌ను సీపీ అభినందించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రుద్రూర్, మే16: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సాయన్న అన్నారు. మండల కేంద్రంలో విద్యార్థులకు కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు శుక్రవారం ఎస్సై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, సీనియర్ నాయకుడు పత్తి రాము, రైడ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీయూ పరిధిలో డిగ్రీ పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి, మే 16: టీయూ పరిధిలోని డిగ్రీ (సీబీసీఎస్) బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ 2వ, 4వ, 6వ సెమిస్టర్ రెగ్యులర్ 1వ, 3వ, 5వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ (2020 నుంచి 2024) బ్యాచ్‌లకు పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం నిర్వహించిన పరీక్షలకు 7,189 మంది విద్యార్థులకు 6,709 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షలకు 829 మంది విద్యార్థులకు 724 మంది హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభం

డిచ్‌పల్లి/సారంగాపూర్, మే 16: డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్(డి)లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులు ముగ్గు పోసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోసాని శ్రీనివాస్, విండో చైర్మన్ రాంచందర్‌గౌడ్, మండల కార్యదర్శి లచ్చమొల్ల రత్నాకర్, ఎంపీడీవో భూక్య లింగం నాయక్, యూత్ అధ్యక్షుడు నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ మండలంలోని నాగారంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా లబ్ధి పొందిన దాదాపు 12 మందికి ఇల్లు నిర్మించుకోడానికి ముగ్గు పోసినట్లు గ్రామ కార్యదర్శి శ్వేత తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంనారాయణ, నాయకులు రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్ పాల్గొన్నారు.

## ఆలయానికి నిధుల మంజూరుపై హర్షం

డిచ్‌పల్లి, మే 16: మండలంలోని రాంపూర్(డి) గ్రామంలో లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయ నిర్మాణానికి ఎండోమెంట్ ద్వారా నిధులను మంజూరు కావడంపై గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఈర్ల అశోక్, కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేండ్లుగా ఆలయ నిర్మాణానికి నిధులు రాక పనులు నిలిచిపోయాయని, చేసిన పనులకు దాతలు, గ్రామస్తులు ముందుకు వచ్చి చందాలు వసూలు చేసి నిర్మాణం చేపట్టామన్నారు. గత నెలలో గ్రామంలో పర్యటించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎండోమెంట్ ద్వారా రూ.28 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. సమావేశంలో గ్రామస్తులు రాజ్‌కుమార్, లచ్చుమొల్ల రాజు, చిన్ననర్సయ్య పాల్గొన్నారు.

## పుష్కరాల విధుల్లో జిల్లా అధికారులు

సుభాష్‌నగర్, మే16 : దేవాదాయ ధర్మదాయ శాఖ జిల్లా అధికారులు గురువారం ఆరంభమైన కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాల్లో విధులు నిర్వహిస్తున్నారు. కంఠేశ్వర్ ఆలయ ఈవో రవీందర్ గుప్తా, రామారెడ్డి కాళభైరవ స్వామి ఆలయ ఈవో ప్రభురాం, శంభునిగుడి ఆలయ ఈవో రాములు నదీ తీరంలో వీఐపీ ఘాట్ పర్యవేక్షణ అధికారులుగా ఈనెల 26 వరకు విధుల్లో ఉంటారు. 12 ఏండ్లకొకసారి వచ్చే నదీ పుష్కరాల్లో విధులు నిర్వహించడం సంతోషంగా ఉందని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేత



సర్టిఫికెట్స్ అందజేస్తున్న జిల్లా జడ్జి భరత లక్ష్మి

వినాయక నగర్, మే16: అమెచూర్ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులకు జిల్లా జడ్జి జీవీఎన్ భరత లక్ష్మి శుక్రవారం బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లను అందజేశారు. అమెచూర్ తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ సాధించిన గంగాధర్(సెకండ్ డన్), గోపికృష్ణ (సెకండ్ డన్), రిత్విక, భవ్య శ్రీ, ప్రవస్తిక, తనిష్క్ బ్లాక్ బెల్ట్ సాధించారని తెలియజేశారు. జిల్లా జడ్జి క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేసి, వారితో పాటు కోచ్ మనోజ్ కుమార్‌ను అభినందించారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Bollapally Sathish Goud** S/o. Bollapally Raja Goud, Age 37 Yrs, Occ:Business, R/o H.No.1-56, Lakkampally (V), Nandipet (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Bollapally Swetha Padma** W/o. Bollapally Satish Goud (Co-Borrower/ Property Holder). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Open Plot No.(18) as per T.L.P.No. 15/2019/NUDA, being part of and comprised in Sy. Nos. 250/P1, and 250/ఆ/1, admeasuring: (532.50) Sq.yards, or (445.22) Sq.mtrs, situated at Gupanpally Village Shivar, Mandal and Dist. Nizamabad, Telangana, within the Grampanchayat limits of Gupanpally Village, Later Merged in the Municipal Corporation of Nizamabad, Regn. Sub. Dist. Nizamabad Rural and Regn. Dist. Nizamabad. Telangana.
**As Bounded by: North:** 20'-0" Wide Road, **South:** Plot No.17, **East:** 33'-0" Wide Road, **West:** Land of Neighbours

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

# ఇండ్ల ఎంపిక, నిర్మాణాలు వేగవంతం చేయాలి

బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



ఇండ్ల నిర్మాణాలపై సూచనలు చేస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

శక్కర్‌నగర్, మే 16: ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, నిర్మాణాల విషయంలో అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ వేగవంతం చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, లబ్ధిదారుల ఎంపిక విషయమై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితా మేరకు సదరు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారికి ఇందుకు సంబంధించిన నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి నిర్మాణ పనులు ఆన్‌లైన్ చేయించడంతో పాటు లబ్ధిదారులకు అందించే బిల్లుల విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. రెండో విడుతలో గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలకు ఎంపికైన వారిని కలిసి వారు ఇండ్లు కట్టుకునే విషయం గురించి అడిగి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇండ్ల నిర్మాణాల విషయంలో అధికారులు పారదర్శకత పాటించాలని, నిబంధనలు అతిక్రమించకుండా ఇంటి నిర్మాణాలు జరిపించాలని ఆయన సూచించారు. గ్రామాల వారీగా ఇండ్ల నిర్మాణాలు పర్యవేక్షించే అధికారులు, ఆయా గ్రామాల్లో ఎంపిక చేసిన కమిటీలతో చర్చించి, గృహనిర్మాణ శాఖ అధికారులతో కలిసి పనులు జరిగేలా చూడాలన్నారు. ఎక్కడా కూడా ఫిర్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## జీలుగ.. భూమిలోని సౌడును తగ్గిస్తుంది



కమ్మర్‌పల్లి సొసైటీలో జీలుగ విత్తనాలను అందజేస్తున్న సొసైటీ చైర్మన్ దేవేందర్

మోర్తాడ్/మాక్లూర్/ఆర్మూర్‌టౌన్/ డిచ్‌పల్లి/ ధర్పల్లి/వేల్పూర్, మే 16 : జీలుగ వేయడం వల్ల భూమిలో సౌడు తగ్గుతుందని కమ్మర్‌పల్లి సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్, ఏవో రమ్యశ్రీ అన్నారు. కమ్మర్‌పల్లి సొసైటీలో శుక్రవారం రైతులకు జీలుగ విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందజేసి వారు మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకెట్ బుచ్చన్న, కార్యదర్శి శంకర్, రైతులు పాల్గొన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో అధికారులు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో పద్మ మాట్లాడుతూ రెండున్నర ఎకరాలకు ఒక జీలుగ బస్తా సరిపోతుందని సూచించారు. అమ్రాద్ సొసైటీలో కూడా జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ అశోక్, ఏఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ భట్టు మహిపాల్ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్, డిచ్‌పల్లి సొసైటీల పరిధిలో రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని పీఏసీఎస్ చైర్మన్లు కోసరాజు రామకృష్ణ, రాంచంద్రాగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సతీశ్‌రెడ్డి, రామకృష్ణ, లింబాద్రి పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ చేస్తున్నట్లు ఏవో వెంకటేశ్, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం ధర్పల్లి సొసైటీ కార్యాలయంలో జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. వేల్పూర్ మండలం మోతె, నడ్కుడ గ్రామాల్లో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్‌రెడ్డి జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవీపేట,మే 16: మండలంలోని రాంపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో (నేడు)శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఈడీఈ ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఫత్తేనగర్, ఎల్‌కే ఫారం, ఫస్టుఫ్లాట్, ధర్యాపూర్ గ్రామాల్లో మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

## బోధన్‌లో బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

శక్కర్‌నగర్, మే 16: బోధన్ పట్టణ మున్సిపల్ పరిధిలో బార్ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. భాస్కర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోధన్ మున్సిపల్ పరిధిలో గతంలో నోటిఫై చేసిన 2-బీ (1) బార్ ఏర్పాటుకు కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఆసక్తి కలిగిన వారు తమ దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

**THE GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD, JAGTIAL.**
(Multi State Co-Operative Bank) (MSCS/CR/1290/2019)
#1-5-171/A, Gayatri Towers-II, Karimnagar Road, JAGTIAL-505 327 (Dist.) TELANGANA.

**ELECTION NOTIFICATION**

All the Member's of the Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial are hereby informed that, I have been appointed as Returning Officer for the Gayatri Co-Op. Urban Bank Ltd., Jagtial to conduct elections for Board of Directors and Office Bearers under Multi State Cooperative Societies Act 2002 and MSCS Rules 2002, as amended with MSCS Act & Rules 2023 by the Cooperative Election Authority, Ministry of Cooperation, Government of India, New Delhi, vide its Orders No. 12011/204/2024, dated: 31-12-2024. As per the election programme given by the competent authority, the election will be conducting on 08-06-2025, from 8.00 AM to 4.00 PM, as per the following Schedule programme, to elect 11 Directors of the Board of the Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial as per provisions of the Bye-Laws of the said Bank and Rule, 19 of Multi State Co-Operative Societies Rules, 2002 as amended in 2023 with MSCS Rules as 2023.The Following is the Detailed Election Programme/Schedule to elect the Board of Directors of the Gayatri Co-perative Urban Bank Ltd., Jagtial:

1. a) Name of the Bank: The Gayatri Co-Operative Urban Bank Ltd.,
b) Registered No. : MSCS/CR/1290/2019.
c) Address of the Bank (Registered Office): #1-5-171/A, Gayatri Towers-II, Karimnagar Road Jagtial Town, Dist:Jagtial, Telangana State.
2. Mode of Election: By Secret Ballot
3. Number of Directors to be elected: General-08, SC/ST-01, Women-02. Total-11

**DETAILED PROGRAMME/SCHEDULE**

| Date | Time | Programme | Place |
|---|---|---|---|
| 16-05-2025 Fri | 11:00 AM | Publication of Provisional List of Members/Delegates, Eligible to Vote | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial.And in the Notice Board Menu of Website of the Bank (www.gayatribank.in/notice-board/) |
| 17-05-2025 to 20-05-2025 Sat to Tue | 11:00 AM to 3:00 PM | Time Window for Raising Objection to the Provisional List | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 21-05-2025 to 23-05-2025 Wed to Fri | 11:00 AM to 03:00 PM | Scrutiny of Objection received to the Provisional List (if any) | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 24-05-2025 Sat | 11:00 AM | Publication of Final List of Members/Delegates, Eligible to Vote | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 26-05-2025to 30-05-2025 Mon to Fri | 11.00 AM to 03.00 PM | Issue and Filing of Nomination Form | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 30-05-2025 Fri | 5.00 PM | Publication of total List of Nominations Received. | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 31-05-2025 Sat | 11:00 AM to 03:00 PM | Scrutiny of Received Nomination Forms | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 31-05-2025 Sat | 5:00 PM | Publication of List of Valid Nominations | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 02-06-2025 Mon | 11:00 AM to 03:00 PM | Withdrawal of Nominations | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 02-06-2025 Mon | 5:00 PM | Publication of Final List of Contesting Candidates | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 08-06-2025 Sun | 08:00 AM to 04:00 PM | Polling | listed below |

**1. Government Old High School,** Old Busstand, Jagtial. (For voters of Jagtial Main, Jagtial Town, Korutla, Metpally, Raikal,Dharmapuri,Dharmaram,Gollapally,Pegadapelly, Mancherial, Naspur, Mandamarri, & Bellampally, Karimnagar Main, Karimnagar Town, Husnabad, Siricilla, Vemulawada, Jammikunta, Peddapally,Godhavarikhani, Armoor, Nirmal, Nizamabad, Branches) **2. The Gayatri Co-Operative Urban Bank Ltd., Branch: Vidya Nagar:** # 2-1-565, Vertex Padigram Complex, University Road, Vidyanagar, Hyderabad - 500044. (For Voters of Dilsukhknagar, LB nagar, Nagaram, Vidyanagar, Jawarharnagar, Meerpet, Koti (Hyderabad), KPHB Colony, Manikonda, Boduppal, Kompally, Kukatpally, Narsingi & Sangareddy Siddipet, Kamareddy, Warangal, Hanamkonda, Bheemaram, Bhongir, Alair, Yadagirigutta, Jangoan, Thirumalgiri Khammam, Kodad, Khanapuram Haveli, Yellandu, Kothagudem, Palwancha, Mahaboobabad & Mothkur Branches Branches )**3. The Gayatri Co-Operative Urban Bank Ltd., Branch: Bhimavaram:** # 23-4-77, Gouse Saheb Street, Town Hall Road, Bhimavaram, West Godhavari District - 534 201, Andhra Pradesh. (For Voters of Bhimavaram, Srirampuram, Vijayawada Main , Vijayawada Town, Guntur, & Nuzividu, Branches).

| | | | |
|---|---|---|---|
| 10-06-2025 Tue | 08:00 AM onwards | Counting of votes | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 13-06-2025 Fri | After Approval of Cooperative Election Authority New Delhi on Format 19M | Declaration of Result of Board of Directors | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |

**ELECTION PROGRAM OF OFFICER BEARER**

| | | | |
|---|---|---|---|
| 14-06-25 Sat | After Declaration of Results of Board Members Election | Announcement of Election Schedule I.Time window for filing nominations II.Scrutiny of nomnation papers III.Time and date for withdrawal IV.Display of List of the contesting candidate and schedule of election. | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 16-06-2025 Mon | 11:00 AM Onwards | Meeting of Newly Constituted Board & Publication of List for Valid Nominations,Polling (if Required) | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| After approval of Cooperative Election Authority, New Delhi on Format 19N | | Declaration of Result of Election of Office Bearers | |

**Note**:1.All the members of the Bank may verify the list of members eligible to vote, kept available with the Head Office and its Branches as per the notice displayed on the Notice Board of the Bank, and also available at www.gayatribank.in/notice-board/ 2.The Nomination Forms may be obtained free of cost from the Returning Officer or the Authorised Officer on a written request from 26-05-2025 To 30-05-2025 (on working days only) from 11.00 AM to 3.00 PM at the Head Office of the Gayatri Co-Operative Urban Bank Ltd., #1-5-171/A, Gayatri Towers-II, Karimnagar Road, Jagtial Town, Dist: Jagtial - 505327, Telangana State.3.Every Nomination Form shall be signed by the two members whose names are included in the list of eligible voters, one of whom shall sign the form as Proposer and the other as Seconder. The Nomination Paper shall also contain a declaration signed by the candidate expressing his/her willingness to stand for election. A member can either propose and second for one candidate only.4.The Nomination Form along with a non-refundable fee as prescribed in the table below by Cash or DD favouring 'Returning Officer' The Gayatri Co-Op Urban Bank Ltd., towards nomination fee shall be presented in person or sent by registered post with Acknowledgement due to the Returning Officer or to any person authorized by the Returning Officer, so as to reach on or before the Date and Time specified in the Election Programme/ Schedule. SC/ST - Rs.1000/-, BC/OBC - Rs.2000/-, Others - Rs.4000/-The members claiming relaxation fees on the above grounds shall produce their relevant Caste Certificate issued by the Competent Authority. 5.A Candidate willing to withdraw his/her nomination shall submit his/her request in person or by the person authorized by the Candidate in writing in the prescribed form before the Date & Time specified in Election Programme.6.The allotment of symbols by the Returning Officer to a candidate shall be final.7.The voters are requested to produce any one of the Photo identity cards issued by Government Authorities or Issued by the Bank. Members/Voters will not be allowed to enter the place of polling without Photo Identity Proof.8.The intending contesting candidates may obtain the voters list from the Bank/Returning Officer on payment of Rs. 1000/-.9.Where a representative on behalf of Firm/Company/Trust/Society is authorized to Exercise the vote, he/she will be allowed to vote only on production of Identity Card Issued by the Bank along with personal Identity Card as mentioned above at Sl. No. 7 above. Further if the representative also happens to be an individual member of the Bank, he/she will have only one vote but cannot exercise vote twice

Date: 16-05-2025
Sd/- B. Satya Prasad,IAS, DIST COLLECTOR,JAGTIAL/RETURNING OFFICER

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



వడ్యాట్ గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేస్తున్న నాయకులు

మోర్తాడ్, మే 16 : వడ్యాట్ గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని, నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్, నవీన్, రవి, సాగర్, సంతోష్, శ్రీధర్, శ్రీనివాస్, నందగౌడ్, లింబాద్రి, విజయ్, మహిపాల్, రమేశ్, మణికంఠ, పోశన్న తదితరులు పాల్గొన్నారు.

**378 మంది అర్హులు..**

ఆర్మూర్‌టౌన్, మే16 : ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆర్మూర్ మండలంలో 539 దరఖాస్తులు వచ్చాయని, అందులో 378 మంది అర్హులను గుర్తించినట్లు ఎంపీడీవో బ్రహ్మానందం తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నివేదికను కలెక్టర్ కార్యాలయానికి పంపనున్నట్లు తెలిపారు.

**మూడు గ్రామాల్లో పనులు ప్రారంభం..**

భీమ్‌గల్, మే 16: మండలంలోని పురాణీపేట్, బెజ్జోరా, బాబాపూర్ గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండల ప్రత్యేకాధికారి, డీపీవో శ్రీనివాసరావు మార్కవుట్ ఇచ్చి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 5 ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసి మార్కవుట్ ఇచ్చి పనులను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని నర్సరీలను సందర్శించారు. ఆయనవెంట ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో జావీద్ అలీ తదితరులు ఉన్నారు.

## యువత చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

శక్కర్‌నగర్, మే 16: సాంకేతిక పెరుగుతున్న తరుణంలో ప్రజలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా గ్రామీణ యువత మత్తు పదార్థాలను వినియోగిస్తూ నిర్వీర్యంగా మారుతున్నని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ అన్నారు. శుక్రవారం రాత్రి సీపీ ఆదేశాల మేరకు బోధన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం వారితో నాటికలు, పాటల ద్వారా పలు చట్టాలపై, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై, మూఢ నమ్మకాలతో పాటు సైబర్ క్రైం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల నిల్వ పరిశీలన

భీమ్‌గల్, మే 16: మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాంను శుక్రవారం డీపీవో శ్రీనివాసరావు పరిశీలించారు. గోదాంలో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

ఆర్మూర్‌టౌన్, మే16: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో రాజాగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ కొన్నేండ్లుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక అనేక విధాలుగా నష్టపోతున్నారని, ప్రైవేటు యాజమాన్యాలు వారిని పరీక్షలు రాయనివ్వడం లేదన్నారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆలూర్ జిల్లా పరిషత్ పాఠశాల 1993-1994 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

ఆర్మూర్‌టౌన్, మే 16: ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 1993-1994 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తోటి విద్యార్థులతో ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపా రు. కార్యక్రమంలో విద్యార్థులు కల్లెం మోహన్, జుమ్మాజి శ్రీనివాస్, శీను తదితరులు పాల్గొన్నారు.

## తూము శుభ్రం చేసిన పాలెం గ్రామస్తులు

మోర్తాడ్, మే 16 : చెరువులకు సాగునీటిని అందించే తూముల నిర్వహణ కోసం సాగునీటి శాఖ అధికారులకు మండలంలోని పాలెం గ్రామ రైతులు సహకారం అందించారు. ఇందిరమ్మ వరదకాలువ ద్వారా పాలెం గ్రామంలోని బూరుగు చెరువు, అబికుంట, ఊర చెరువు, తొర్తి గ్రామానికి చెందిన నల్లచెరువులకు కిమీ 18.70 వద్ద ఉన్న తూము ద్వారా నీటిని అందిస్తారు. ఈ తూములో చేరిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త తొలగించేందుకు లష్కర్లకు పాలెం రైతులు శుక్రవారం సాయం చేయడంతో తూము మొత్తం శుభ్రంగా మారింది. దీని ద్వారా నాలుగు చెరువులను నింపడంతో 321 ఎకరాలకు సాగునీరు అందుతుందని, సహకరించిన రైతులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.